**టర్కి విదేశాంగ మంత్రి భారత్ పర్యటన (ఆగష్టు 18-20, 2016)**

ఆగష్టు 18, 2016

టర్కి విదేశాంగ మంత్రి, HE Mr మెవ్లుట్ కవుసోగ్లు 18-20 ఆగష్టు, 2016 లలో భారత్ పర్యటించనున్నారు. గత సంవత్సరం భారత్ లో ట్రాన్సిట్ హాల్ట్ పై వుండి గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రిని కలిసిన తరువాత, మంత్రి కవుసోగ్లు భారత్ కు చేస్తున్న మొదటి అధికార పర్యటన ఇది.

ఈ పర్యటనలో, గౌరవనీయురాలైన విదేశాంగ మంత్రి మంత్రి కవుసోగ్లు తో ఆగష్టు 19 న చర్చలు జరుపుతారు. ఈ చర్చల్లో ద్వైపాక్షిక బంధము లోని అన్నీ అంశాలు, బహుప్రాంతీయ మరియు ప్రాంతీయ అంశాలు చర్చిస్తారు. అదనముగా, మంత్రి కవుసోగ్లు 19 ఆగష్టు న గౌరవనీయులైన భారత ఉప రాష్ట్రపతిని వెళ్ళి కలవనున్నారు.

ఆయన ఇంకా 20 ఆగష్టు న హైదరాబాద్ సందర్శించి అక్కడ టర్కిష్ కాన్సులేట్ భవనాన్ని అధికారికంగా ప్రారంభిస్తారు.

భారత్ మరియు టర్కిల మధ్య గాఢంగా వేళ్లునిన బంధాలు వున్నాయి. మన ద్వైపాక్షిక బంధాలు ఎప్పటి కప్పుడు జరుగుతున్న ఉన్నత స్థాయి రాకపోకలతో నిలబెట్టి బలపరచబడ్డాయి. ద్వైపాక్షిక వాణిజ్యం కూడా పెరుగుతున్నది మరియు గత సంవత్సరం అది US $ 6.3 బిలియన్ల అంకె ను తాకింది. టర్కి విదేశాంగ మంత్రి పర్యటన మన బంధాలను మరింత పటిష్టం చేయగలదని మేము ఆశిస్తున్నాము.

న్యూ ఢిల్లీ
ఆగష్టు 18, 2016